అక్కచెల్లెమ్మలకు 'ఆసరా'

- వరుసగా మూడో ఏడాది నిధులను మంజూరు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- పొదుపు సంఘాల ఖాతాల్లో నగదు జమ
- జగనన్న రుణం మరువలేమంటున్న పొదుపు మహిళలు

28న వైఎస్సార్ ఆసరా కార్యక్రమం

ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఈ నెల 28వ తేదీన వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు అంజాద్‌అలీ, రాజమోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి పొదుపు మహిళా సంఘాలకు వైఎస్సార్ ఆసరా పథకం కింద 3వ విడత నగదు జమ చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి హాజరవుతారని చెప్పారు. కార్యక్రమానికి పొదుపు మహిళా సంఘాల సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు. అదే రోజు సాయంత్రం శ్రీశైలం మండలంలో నిర్వహించే వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి ఎమ్మెల్యే హారవుతారని పేర్కొన్నారు.


వైఎస్సార్ ఆసరా ప్రారంభ కార్యక్రమాన్ని నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తిలకిస్తున్న పొదుపు మహిళలు

ఆత్మకూరు: గత ప్రభుత్వం పొదుపు మహిళలకు రుణ మాఫీ చేస్తానని మోసం చేయడంతో పొదుపు సంఘాలు అప్పుల్లో కూరుకుపోయాయి. నాలుగేళ్ల క్రితం రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో పొదుపు మహిళల కష్టాలు, కన్నీళ్లు తెలుసుకుని మీకు అండగా నేనున్నానంటూ అభయమిచ్చారు. ఓ అన్నగా అండగా ఉంటానంటూ చెబుతూ మీ పొదుపు సంఘాల్లో ఎంత అప్పు ఉంటుందో అంత మొత్తాన్ని మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విడతల వారీగా చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీని నెరవేరుస్తూ స్వయంగా పొదుపు మహిళా సంఘాల ఖాతాల్లో నగదు జమచేస్తున్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఈ నెల 25న వైఎస్సార్‌ఆసరా పథకం కింద 3వ విడత ఆర్థిక సాయాన్ని ఏలూరు జిల్లా దెందలూరు నుంచి ఒక్క బటన్ నొక్కి విడుదల చేశారు. ఈ మేరకు నగదు లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ అవుతోంది. దీంతో పొదుపు మహిళలు సీఎం ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

7,399 పొదుపు సంఘాలకు లబ్ధి..

వైఎస్సార్ ఆసరా మూడో విడత కింద డివిజన్ పరిధిలో 7,399 పొదుపు సంఘాలకు రూ.487496032 నగదు విడుదలయ్యింది. శ్రీశైలం నియోజకవర్గంలో శ్రీశైలం 3,227 గ్రూపులకు గాను 21కోట్ల 45లక్షల 12వేల 336 రూపాయలు, నందికొట్కూరు నియోజవర్గంలో 4,072 పొదుపు గ్రూపులకు 27 కోట్ల 29 లక్షల, 83 వేల 696 రూపాయలు మంజూరయ్యాయి.

మా గ్రూపునకు రూ.4 లక్షల 90 వేల రుణమాఫీ జరిగింది



నా పేరు లీలావతమ్మ. మాది శ్రీరేణుక గ్రూప్. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసేటప్పటికి మా ఖాతాలో రూ.4 లక్షల 90 వేల అప్పుగా ఉంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మా మొత్తం 4 లక్షల 90 వేల ను రుణ మాఫీ చేశారు. ఇందులో నా వంతుగా రూ.49 వేలు మాఫీజరిగింది. నాలుగు విడుతల్లో మాఫీ చేస్తామన్న ముఖ్యమంత్రి ఇప్పటికే రెండు విడుతలుగా మాఫీ చేశారు. ఒక్కొక్క విడుత రూ.12,250 చొప్పున రెండు విడుతలుగా రూ..24,500 మాఫీ జరిగింది. మళ్లీ మూడవ విడుత రూ.12,250 లు మాఫీ జరగనుంది. మాట ఇచ్చి రుణమాఫీ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఒక్కరే . పొదుపు మహిళా గ్రూప్ సంఘాల అందరు ఆయన వెంట ఉంటాం.

– లీలావతమ్మ, కరివేన, ఆత్మకూరు

మండలాల వారీగా లబ్ధిదారుల వివరాలు

నియోజకవర్గం	మండలం	పొదుపు మహిళా సంఘాలు	మొత్తం నగదు
శ్రీశైలం	ఆత్మకూరు	909	రూ.45431419
	వెలుగోడు	879	రూ.72667224
	బండిఆత్మకూరు	773	రూ.49275941
	మహానంది	666	రూ.47137751
	శ్రీశైలం	00	రూ.----
నందికొట్కూరు	జూపాడుబంగ్లా	725	రూ.38427880
	పాములపాడు	768	రూ.49378247
	నందికొట్కూరు	695	రూ.51586034
	కొత్తపల్లి	532	రూ.33218191
	పగిడ్యాల	756	రూ.68219170
	మిడుతూరు	596	రూ.32153175

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



నా పేరు నారాయణమ్మ. మాది కరివేన గ్రామం. మా గ్రూప్‌లో 13 మంది సభ్యులున్నారు. ఇందులో మా గ్రూపునకు రూ.5లక్షల 60 వేల మాఫీ జరిగింది. ఒక్కొక్క సభ్యురాలికి రూ.38,946లు చొప్పున రుణమాఫీ జరిగింది. ప్రస్తుతం ఒక్కో విడుత రూ.9,736 చొప్పున రెండు విడుతలుగా రూ.19,473లు రెండు విడుతల్లో జమ అయ్యింది. ప్రస్తుతం 3వ విడుత రూ.9,736 జమ కానుంది. ముఖ్యమంత్రి ఆసరా పథకం కింద రుణమాఫీ చేయడం ఎంతో సంతోషంగా ఉంది. పొదుపు మహిళలు గా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు.

– నారాయణమ్మ, కరివేన, ఆత్మకూరు

నిధులు ఖాతాల్లో జమ అవుతాయి



వైఎస్సార్ ఆసరా మూడో విడుత నగదును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 25న విడుదల చేశారు. ఇప్పటికే లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచాం. ఇందుకు సంబంధించిన జాబితాను గ్రామ, వార్డు సచివాలయల్లో వెల్లడించాం. విడుదైన నగదు రెండు మూడు రోజుల్లో అన్ని గ్రూపుల ఖాతాల్లో జమ అవుతుంది.

– ఉమామహేశ్వరి ,ఏపీయం, ఆత్మకూరు

మున్సిపల్ వేలంపాట వాయిదా

ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో శనివారం నిర్వహించిన బహిరంగ వేలం పాటలకు ఎవరూ హాజరు కానందున వేలాన్ని వాయిదా వేశామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. వేలంపాటలు ఈ నెల 27వ తేదీన నిర్వహిస్తామని చెప్పారు. వేలంలో దినసరి మార్కెట్, వారపుసంత, బస్టాండ్ ఫీజులు, చిన్నకమేలా, చికెన్, చేపల మార్కెట్ వేలాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 27న మధ్యాహ్నం 12 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో వేలం పాటలు జరుగుతాయని, ఆసక్తిగల వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంతమార్కెట్ వేలాలు

పగిడ్యాల: మండలంలోని లక్ష్మాపురం, పగిడ్యాల గ్రామ పంచాయతీల పరిధిలోని సంతమార్కెట్, బండిమెట్ట వేలాలను శనివారం ఈఓపీఆర్డీ పుల్లయ్య, సర్పంచుల అధ్వర్యంలో నిర్వహించారు. పగిడ్యాల గ్రామపంచాయతీ బండిమెట్ట, సంతమార్కెట్ వేలాన్ని రూ.1.74 లక్షలకు తిమ్మయ్య అనే వ్యక్తి దక్కించుకున్నారు. లక్ష్మాపురం పంచాయతీలో రూ.20 వేలకు జమ్మన్న అనే వ్యక్తి వేలం పాడినట్లు ఈఓపీఆర్డీ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

27న వెలుగోడు మార్కెట్ల వేలం

వెలుగోడు: ఈ నెల 27వ తేదీన మేజర్ పంచాయతీకి సంబంధించి మార్కెట్లకు 2023–2024వ సంవత్సరపు వేలం నిర్వహిస్తున్నట్లు ఈఓ హరిలీలా తెలిపారు. పంచాయతీకి సంబంధించి సంత మార్కెట్, బస్టాండ్, జంతు వధశాలను ఏప్రిల్ 1, 2023 నుంచి 31–03–2024వ తేదీ వరకు ఏడాది పాటు రుసుము వసూలు చేసుకునేందుకు సోమవారం ఉదయం 11 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వేలంలో పాల్గొనే వారు సంత మార్కెట్‌కు రూ.50 వేలు డిపాజిట్, బస్టాండ్‌కు రూ.50 వేలు, జంతు వధశాలకు రూ.30 వేలు డిపాజిట్ డీడీ ద్వారా చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలం దక్కించుకున్న వారు 3 శాతం స్టాంప్ డ్యూటీ కచ్చితంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు.

క్లుప్తంగా

ఉపకార వేతనానికి విద్యార్థుల ఎంపిక


స్వరూపారాణి, సుమంత్ బండిఆత్మకూరు — రాకేష్ పాములపాడు

బండిఆత్మకూరు: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ ఉపకార వేతనానికి నిర్వహించిన ప్రతిభ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన స్వరూపారాణి, సుమంత్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు మాధురి తెలిపారు. గత కొద్దిరోజుల క్రితం నిర్వ హించిన పోటీ పరీక్షలో విరు ప్రతిభ చూపి ఎంపికయ్యారన్నారు.

పాములపాడు: పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థి రాకేష్ ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికై నట్లు హెచ్ఎం గోపాల్ శనివారం తెలిపారు. ఈ విద్యార్థికి ప్రతి సంవత్సరం రూ.12 వేలను ప్రభుత్వం అందిస్తుందన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టండి


సమావేశంలో ఎంపీడీఓ జీఎన్ఎస్‌రెడ్డి

మిడుతూరు: గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టడంతో పాటు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ జీఎన్ఎస్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం, మహిళా పోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్లులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ బయోమెట్రిక్ సర్వీసులు, ఆసరా పోగ్రాం, స్పందనలో వచ్చిన వినతులు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. జగనన్న లే –అవుట్లలో ఇంటి నిర్మాణాలను వేగవంతం చేసుకునేలా చైతన్యం తీసుకురావాలని చెప్పారు.

కొలతల ప్రకారం పనులు చేయండి


ఉపాధి కూలీలకు సూచనలు చేస్తున్న ఎంపీడీఓ


కొత్తపల్లి: ఉపాధి కూలీలు కొలతల ప్రకారం పని చేయాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు పనిప్రదేశంలో నాలుగు గంటలు పనిచేయాలని ఎంపీడీఓ మేరి సూచించారు. శనివారం మండలంలోని నందికుంట గ్రామ సమీపంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. ముందుగా పనులు సరైన కొలతల ప్రకారం చేస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కనీసవేతన రూ.257 పడాలంటే ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఇచ్చిన కొలతల మేర పనిచేయాలన్నారు. ఎవరైనా హాజరులో అవకతవకలకు పాల్పడితే ఆన్‌లైన్‌లో వెంటనే ఏ గ్రూపు వారు ఆపని చేశారో వెంటనే తెలుస్తుందని, వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏపీఓ రాజునాయక్, టెక్నికల్ అసిస్టెంట్ ఓబులమ్మ ఉన్నారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి కృషి


రైతులకు మంజూరైన వ్యవసాయ పనిముట్లు

మహానంది: రైతుల ఆర్థికాభివృద్ధికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని వ్యవసాయ సలహామండలి చైర్మన్ శరభారెడ్డి అన్నారు. అబ్బీపురం సర్పంచ్ శ్రీలక్ష్మి, ఏఓ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో శనివారం వైఎస్సార్ యంత్రసేవ పథకం కింద మంజూరైన పనిముట్లను పంపిణీ చేశారు. ఈ మేరకు శరభారెడ్డి మట్లాడుతూ రైతులు తమ అనుభానికి తోడు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమాంజలి, రైతులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత


బాధితులకు వంట సామగ్రి అందిస్తున్న రెడ్‌క్రాస్ సభ్యులు

మహానంది: మహానంది మండలం అల్లినగరం గ్రామంలో మూడు రోజుల క్రితం ప్రమాద వశాత్తు పూరి గుడిసెలు కాలిపోయాయి. ఇండియన్‌రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ జనార్ధన్‌శెట్టి, డిప్యూటీ తహసీల్దార్ నారాయణరెడ్డిలు చేతుల మీదుగా బాధితులు మధు, విజయ్ కుటుంబాలకు వంట సామగ్రి, నిత్యావసర సరకులను అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ ,సభ్యులు దస్తగిరి, అమర్నాథ్, ప్రకాష్, రాంప్రసాద్, వీఆర్వో ఏస్వేరమ్మ పాల్గొన్నారు.

ఆడపడుచులకు అండగా సీఎం జగనన్న

ఆత్మకూరు: రాష్ట్రంలోని అడపడుచులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉన్నారని ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని 1, 2, 3 వార్డుల్లో పొదుపు సంఘాల మహిళలకు వైఎస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో పొదుపు మహిళల కష్టాలు చూసి వారు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు 3వ విడుతగా శనివారం వైఎస్సార్ ఆసరాను విడుదల చేశారని చెప్పారు. వైఎస్సార్ ఆసరా కింద ఆత్మకూరు పట్టణంలో 311 సంఘాల 3,059 సభ్యుల ఖాతాలకు రూ.1,68,97,211 జమ చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి అందిస్తున్న నిధులను పొదుపు మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. అనంతరం పొదుపు సంఘాల మహిళలకు ఆసరా చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాజగోపాల్, పార్వతి, దరగమ్మ, షఫివూన్, పరిమళ, కరిముల్లా, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.


ఆసరా చెక్కు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియా మారూఫ్

కార్యక్రమాన్ని తిలకించిన మహిళలు

నందికొట్కూరు: వైఎస్సార్ ఆసరా మూడో విడత నగదును రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏలూరు జిల్లా దెందలూరు నుంచి జమ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కిషోర్ తెలిపారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషనర్, మెప్మా, పొదుపు సభ్యులు తిలకించారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో 706 గ్రూపులకు రూ, 4,39,38,660లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం శాంతకుమారి, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆసరా మహిళలకు వరం

పగిడ్యాల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా పథకం వరం లాంటిదని ఎంపీడీఓ వెంకటరమణ, తహసీల్దార్ భారతి తెలిపారు. శనివారం స్థానిక వైకేపీ కార్యాలయంలో పొదుపు మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశాన్ని టీవీ ద్వారా పొదుపు మహిళలకు చూపించారు. వారు మాట్లాడుతూ మండలం వ్యాప్తంగా 756 పొదుపు సంఘాలకు రూ.6.82కోట్ల ఆసరా నిధులు పొదుపు మహిళల బ్యాంకు ఖాతాలకు సీఎం జమచేసినట్లు తెలిపారు. ఇప్పటిదాకా 3పర్యాయాలుగా మండలం వ్యాప్తంగా 7,564మంది సభ్యులకు రూ.20.46కోట్ల నిధులను వారి బ్యాంకు ఖాతాలకు జమచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్యాల దివ్య, వైఎస్ ఎంపీపీ అరుణమ్మ, రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ రమాదేవి, ఏపీఎం శ్రీనివాసులు, వెలుగు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వ్యతిరేకి చంద్రబాబు


లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

- ఎమ్మెలే తొగురు ఆర్థర్
- నందికొట్కూరులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

నందికొట్కూరు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వ్యతిరేకి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే తొగరు ఆర్థర్ అన్నారు. శనివారం పట్టణంలోని 4వ సచివాలయం పరిధిలోని బైరెడ్డి శేషశాయనరెడ్డి నగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ జగనన్న మళ్లీ సీఎం కావాలని ప్రజలు దీవించాలని కోరారు. ప్రజలను సమస్యలు ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఇళ్ల స్థలాలు, పక్కాగృహాలు మంజూరు చేయాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సీఎం వైఎస్ జగనన్న వెంట ఉన్నారని ఓర్వలేక చంద్రబాబు విషం చిమ్ముతున్నారన్నారు. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇస్తోందని చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో జగనన్న కాలనీల నిర్మాణాలు చూసి చంద్రబాబుకు వణుకుపట్టిందని చెప్పారు. జగనన్న సంక్షేమ పథకాలను ఆయనకు పిచ్చిక్కిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అర్హతే ప్రామాణికంగా అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్‌బాబు, మున్సిపల్ కమిషనర్ కిషోర్, డీఈ నబిరసూల్, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్ జాకీర్ హుసేన్, సింగిల్ విండో చైర్మన్ హుసేనయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సగినేల రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు జీఎండీ రఫి, డాక్టర్ వనజ, ఆర్ట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో అన్ని వసతులు కల్పిస్తాం

కొత్తపల్లి: జగనన్న కాలనీల్లో లబ్ధిదారులకు అన్ని వసతులు కల్పిస్తామని, నీటి కొరత లేకుండా చూస్తామని భూగర్భజలాల డిప్యూటీ డైరెక్టర్, నియోజకవర్గ ప్రత్యేకాధికారి రఘురామ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జగనన్న లేఅవుట్లను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో 105 మందికి కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నుంచి ఇల్లు నిర్మాణం చేసుకునేందుకు అనుమతులు వచ్చాయన్నారు. ఈ కాలనీలో లబ్ధిదారులకు ఎటువంటి సమస్యతలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో అంతర్గత రోడ్లు, విద్యుత్, బోర్లు వేసి నీటిసమస్య లేకుండా చేస్తామని చెప్పారు. ఆయన వెంట హౌసింగ్ డీఈ ప్రభాకర్, ఎంపీడీఓ మేరి, లబ్ధిదారులు ఉన్నారు.


కొత్తపల్లి జగనన్న కాలనీలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

మిడుతూరు: ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసుకోవాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి రఘురాం అన్నారు. శనివారం మండల పరిధిలోని 49–బన్నూరు, మిడుతూరు–1 జగనన్న లేఅవుట్ నిర్మాణాలను పరిశీలించారు. ఏ ఏ దశలలో ఇంటి నిర్మాణాలు సాగుతున్నాయే ఆరా తీశారు. కార్యక్రమంలో డీఈ ప్రభాకర్, ఏఈ రమేష్, పంచాయతీ కార్యదర్శి బిజాన్ బీ తదితరులు పాల్గొన్నారు

వైభవంగా రథోత్సవం

కొత్తపల్లి: మండలంలోని దుద్యాల గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీసమేత వేణుగోపాల స్వామి, శ్రీ పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి వార్ల రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ పురోహితులు సుబ్రహ్మణ్య శర్మ, గ్రామపెద్దల సమక్షంలో ముందుగా దేవతామూర్తుల విగ్రహాలను నందివాహనంపై గ్రామంలో ఊరేగించారు. ఉత్సవమూర్తుల విగ్రహాలను రథంలో వేయించింపజేసి ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు. రథం ముందు సాత్వికబలి అర్పించిన అనంతరం ముందుకు సాగింది. గ్రామంలోని పురవీధుల వెంట రథోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. రథం ముందు నందివాహనంపై దేవాత మూర్తుల విగ్రహలు ఊరేంగిపుగా వెళ్తుండగా రథంత్సవం కొనసాగింది.



భక్తజన సందోహం మధ్య సాగుతున్న రథోత్సవం

మహానందిలో వీకెండ్ సందడి

మహానంది: వీకెండ్ సందర్భంగా శనివారం మహానంది భక్తులతో కళకళలాడింది. వేలాది సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణాలు సందడిగా కనిపించాయి. ఆలయానికి వచ్చిన భక్తులు స్థానిక కోనేర్లలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీకామేశ్వరీదేవి మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు. అలాగే భక్తులు కోదండరామాలయం, వినాయకనంది, గరుడనంది ఆలయాలను సందర్శించారు.


మహానందీశ్వరాలయంలో భక్తుల రద్దీ

బస్ కండెక్టర్ నిజాయితీ


ఉంగరాలు బాధితుడికి అప్పగిస్తున్న కండెక్టర్ పోలేరప్ప

శ్రీశైలంప్రాజెక్ట్: ధర్మవరం డిపో ఆర్టీసీ బస్సులో ఈనెల 18 వ తేదీన కూలీ పనిచేసుకునే ఈశ్వర్ సున్నిపెంట నుంచి దోర్నాల వరకు ప్రయాణిస్తూ తన రెండు బంగారు ఉంగరాలను పోగొట్టుకున్నాడు. కండెక్టర్ ఫోన్ నంబర్ కనుకొని సంప్రదించగా బస్సులో ఉన్న ఉంగరాలను గమనించిన కండెక్టర్ పోలేరప్ప వాటిని శనివారం తీసుకువచ్చి సున్నిపెంట కార్గో ఏజెంట్ బాజి ఆధ్వర్యంలో బాధితుడికి అందజేశాడు. కండక్టర్ పోలేరప్ప నిజాయితీని అందరూ మెచ్చుకున్నారు.

10వ తరగతి విద్యార్థులకు ఉచిత బస్‌సర్వీస్

ఆత్మకూరు:10 వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆత్మకూరు డిపో మేనేజర్ మహేంద్రుడు శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 3 నుంచి 18వ తేదీ వరకు జరిగే 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు వారి నివాస స్థలం నుంచి పరీక్షా కేంద్రం వరకు బస్‌పాస్ లేకున్నా హాల్‌టిక్కెట్లను కండెక్టర్‌కు చూపించి ఉచితంగా ప్రయాణం చేయవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

31న న్యాయవాదుల సంఘం ఎన్నికలు

నందికొట్కూరు: న్యాయవాదుల సంఘానికి ఎన్నికలు నిర్వహిస్తునట్లు ఎలక్షన్ ఆఫీసర్ వెంకటరాముడు తెలిపారు. శనివారం కోర్టు ఆవరణలో న్యాయవాదుల సంఘం కార్యవర్గమునకు ఎన్నిక నిమిత్తం నామినేషన్లు ఎలక్షన్ ఆఫీసర్ స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా సీ. విజయకుమార్, కే. భాస్కర్, జనరల్ సెక్రటరీగా వడ్ల శరభయ్య, ట్రెజరర్‌గా వీ. అరుణ్‌కుమార్ బరిలో నిలిచారన్నారు. ఈ నెల 26న నామినేషన్లు స్క్రూటినీ చేయడం జరుగుతుందని చెప్పారు. 27న విత్‌డ్రాయల్, 31న ఎన్నిక ఉంటుందని తెలిపారు.

అత్తింటి వేధింపులపై ఫిర్యాదు

నందికొట్కూరు: భర్త అశోక్, అత్త వసంతమ్మ, మామ చంద్రపాల్, తోడి కోడలు రాములమ్మ అందరూ కలిసి వేధింపులకు గురి చేస్తున్నారని వడ్డెమానుకు చెందిన కవిత శనివారం బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు విచారణ చేపట్టి కేసు నమోదు చేస్తామని బ్రాహ్మణకొట్కూరు ఎస్‌ఐ ఓబులేసు తెలిపారు.

చిరుధాన్యాలతో బహుళ ప్రయోజనాలు

మిడుతూరు: గర్భిణులు, బాలింతలు చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల మంచి పోషకాలు లభిస్తాయని తలముడిపి మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ అన్నారు. శనివారం మండలపరిధిలోని బైరాపురం, తిమ్మాపురం అంగన్ వాడీ కేంద్రాలలో పౌష్టికాహార పక్షోత్సవాలను పురస్కరించుకొని పోషణ్ పఖ్వాడ కార్యక్రమంలో భాగంగా ఈసీసీ డే నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారంలో ప్రతిరోజు చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలని సూచించారు. వీటిలో బలవర్ధకమైన పోషకాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్‌వైజర్ రేణుకాదేవి, హెల్త్ సూపర్‌వైజర్ బాలసుబ్బారెడ్డి, వర్కర్లు శైలజ, ఖైరున్ పాల్గొన్నారు.

ఆగమ పాఠశాలకు త్వరలో ప్రత్యేక భవనం

శ్రీశైలం టెంపుల్: శ్రీశైలదేవస్థానం పరిధిలో త్వరలో ఆగమపాఠశాలకు అన్ని సదుపాయాలతో ప్రత్యేక భవనం నిర్మించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని శ్రీశైలదేవస్థాన ఈఓ ఎస్ లవన్న తెలిపారు. దేవదాయ, ధర్మదాయశాఖ పరిధిలోని అర్చక ట్రైనింగ్ అకాడమీ, శ్రీశైల దేవస్థానం సంయుక్తంగా నిర్వహిస్తున్న అర్చక ఆగమ పునరుశ్చరణ తరగతుల కార్యక్రమానికి ఈఓ ఎస్ లవన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఈఓ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా శ్రీశైలదేవస్థానం ఆగమ పాఠశాలను నిర్వహిస్తోందన్నారు. అర్చకులకు సంబంధించి పలు సూచనలు సలహాలు చేశారు. అనంతరం కో ఆర్డినేటర్ డాక్టర్ వీఎమ్ చక్రవర్తి దైవసన్నిధిలో చేయకూడని 32 అపచారాలను వివరించారు. అనంతరం తరగతులకు హాజరైన 200 మంది శిక్షణార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ డా.వేదాంతం రాజగోపాలచక్రవర్తి, ఆలయ ఏఈఓ హరిదాసు, స్వామివార్ల ప్రధానార్చకులు వీరయ్యస్వామి పాల్గొన్నారు.


ధ్రువపత్రం అందజేస్తున్న ఈఓ లవన్న

కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై పోరాటం

బండిఆత్మకూరు: కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తున్నట్లు సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు రత్నమయ్య, రాజేష్, డేవిడ్ తెలిపారు. శనివారం బండిఆత్మకూరులో చలో పార్లమెంటు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రైతులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. ధనవంతులైన అదానీ, అంబానీలకు ప్రజాధనాన్ని దోచిపెడుతున్నారన్నారు. మోదీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చలో పార్లమెంటు కార్యక్రమాన్ని వచ్చే నెల 5వ తేదీన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఆత్మకూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను, ఆ ప్రభుత్వ పాలనను వ్యతిరేకించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం పిలుపునిచ్చారు. పట్టణంలోని ధనుంజయ మీటింగ్‌హాల్‌లో శనివారం ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే పోరాట ప్రదర్శనను విజయవంతం చేయాలని పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఆ సంఘాల నాయకులు సుధాకర్, రామ్‌నాయక్, రణధీర్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి

కొత్తపల్లి: ఆర్అండ్‌బీ రోడ్డు బస్‌స్టాప్ నుంచి చిన్న గుమ్మడాపురం వరకు 0.8 కిలోమీటర్ల రోడ్డు పనులను పూర్తి చేయాలని సీపీఎం మండల నాయకులు ఎస్ స్వాములు, శాఖ కార్యదర్శి ఎం జ్ఞాన సూర్యుడు డిమాండ్ చేశారు. నిలిచిపోయిన రోడ్డు పనులను పూర్తి చేయాలని శనివారం సీపీఎం ఆధ్వర్యంలో చిన్నగుమ్మడాపురం గ్రామంలో సంతకాల సేకరణ చేపట్టారు. వారు మాట్లాడుతూ ఆర్ అండ్ బి రోడ్డు బస్ స్టాప్ నుండి చిన్న గుమ్మడాపురం వరకు 0.8 కిలోమీటర్ల రోడ్డు 66.70 లక్షల నిధులతో 2019 జనవరి 2న మెగా ఇంజనీరింగ్ కంపెనీ వారు పనులు ప్రారంభించారన్నారు. పాత రోడ్డును జేసీబీలతో తవ్వి కంకర మాత్రమే వేసి దానిపై కనీసం మట్టి కూడా వేయకుండా వదిలేయడం వల్ల గ్రామ ప్రజలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. కార్యక్రమంలో సంసోను, స్వాములు, ప్రభాకర్, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

వార్డెన్ సస్పెన్షన్

నంద్యాల: పాణ్యం మండలం నెరవాడమెట్ట గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఇటీవల విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఘటనపై కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ విచారణకు ఆదేశించారు. ఐటీడీఏ, రెవెన్యూ అధికారులు విచారణ చేసి నివేదిక సమర్పించగా వార్డెన్ పద్మావతిని సస్పెండ్ చేసినట్లు డీఆర్‌ఓ పుల్లయ్య శనివారం తెలిపారు. అధికారులు గుర్తించిన లోపాల ఆధారంగా కలెక్టర్ నిర్ణయం తీసుకున్నట్లు డీఆర్‌ఓ చెప్పారు.